


# పార్ట్ టైమ్ లవ్

ఎమ్. హారా [?]

"నా ఇష్టం వచ్చిన బట్టలు వేసుకుంటాను."

"మీ ఇష్టం వచ్చినట్లు ఉండడానికి మీరిప్పుడేం బుజ్జిపాపాయి కారు. నలుగురు పిల్లలున్నారు నాతిచరామి .... నాతిచరామి .... అంటూ నా కొంగు పట్టుకుని పదేళ్ళు కాపురం చేశారు"

అలివేలు వాగ్ధోరణికి అడ్డువస్తూ "ఇప్పుడు అవన్నీ ఎందుకే—" అంటూ తల దువ్వుకుంటూ మాటల్ని పొడిస్తున్నాడు [?] మందరం.

"అవునవును . . .ఇప్పుడవన్నీ ఎందుకు? గతం గతః అని దులిపేసుకుంటే నే నెక్కడికి పోవాలి దేవుడో . . . . నా పిల్లలకి దిక్కెవరు దేవుడో . ." రాగాన్ని అందుకుంటూ ఏడ్వడానికి నాంది ప్రస్తావనగా పమిట చెంగుతో కళ్ళద్దుకుని కాటుకని ముఖమంతా పులుముకుంది అలివేలు.

"ఇప్పుడేమయిందనే ఇంత రాద్ధాంతం చేస్తున్నావ్" అంటూ తాపీగా ముఖానికి పౌడర్ [?] పట్టిస్తున్నాడు మందరం.

"ఇంకా ఏమీ అవలేదనేగా మీ ఉద్రేకం. నేనూ, పిల్లలు మీకు అడ్డంగా ఉన్నామనేగా మీ దుగ్ధ. అనాధో దేవ రక్షితః అని ఆ దేవదేవుడే దిక్కు మాకు" అంటూ తన ఎదలోని ఆక్రోశమంతా ముక్కుతో చీదేసి యథాశక్తి రోదనా స్వరాన్ని పెంచింది.

"అబ్బా . . .ఆపవే. . .నీ శోకాలు . . .ఆపవే

అనుభవము, సమరతగల అధ్యాపకులచే నిర్వహించబడుచున్న
మెడికల్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రన్సు శిక్షణకు

**పూర్ణా ట్యుటోరియల్ కాలేజి,**
లక్ష్మీపురం, గుంటూరు-2. ఫోన్స్ : 21223, 24677

మీ సౌకర్యార్థం మీకు దగ్గరలో మా కోచింగ్ బ్రాంచీలు:
పొన్నూరు-యస్. కె. యస్. జూనియర్ కాలేజి. బాపట్ల – మునిసిపల్ హైస్కూలు
విజయవాడ – శాతవాహన కాలేజి ఆవరణలలో కలవు
అన్నిచోట్ల అడ్మిషన్లు 15–5–80 నుండి

క్లాసులు 25-5-80 నుండి

గమనిక : గుంటూరు కేంద్రంలో బాలబాలికలకు హాస్టలు వసతి కలదు.
నిర్వహణ: గింజుపల్లి పూర్ణచంద్రరావు, యం.ఏ., యం.ఇడి., యల్ యల్.బి.,డి.జె.
ప్రిన్సిపాల్, పూర్ణా కాలేజి, గుంటూరు-2.

సువర్ణజయంతి సంవత్సరం
SEVASHRAM PRODUCTS UDAIPUR
79 80
ఆయుర్వేద సేవాశ్రమ్ లిమిటెడ్
50 సంవత్సరాల ప్రజల సేవకి
మా కృతజ్ఞతలు



ఋషి పుంగవులు
యుగయుగాల
తరబడి పరిశోధన

సేవాశ్రమ్ వారి
ఆవు మార్కు



బ్రహ్మీ ఉసిరి తలనూనె
మరియు నల్ల పళ్ళ పొడి
బ్రహ్మీ ఉసిరి తలనూనె ఆధునిక పద్ధతిలో
తయారుచేయబడిన నూనె మాత్రమే కాదు,
ఒక ఆయుర్వేద సౌందర్య ప్రసాదిని.
ఈ నల్ల పళ్ళపొడి కేవలం పళ్ళపొడే కాదు.
ఒక ఆయుర్వేద ఔషధం.
ఆయుర్వేద సేవాశ్రమ్ లిమిటెడ్ ఉదయపూర్, బారకాశి, హైదరాబాద్.
heors'-AS-147 TEL

బాబూ . . . . ఏంటిది దడుచుకుంటుంది" అంటూ విసుగ్గా బూట్లు వేసుకోసాగాడు సుందరం.

"అవును లెండి . . . . మీ కంటికి నేను రాక్షసిలా పిశాచిలా కనబడుతున్నాను. నా మాటలే మీకు ఆముదల్లా ఉన్నాయి. భార్య రూపవతి శత్రుః అని చదివాను గాని వయస్సుచేత అనాకారిగా కనబడుతున్నభార్య, భర్తకి శత్రువని నేనెక్కడ చదవలేదు. వినలేదు. నాలుగు రెళ్ళు ఎనిమిది వేల కట్నం తీసుకున్నప్పుడు మీకు నేను అప్సరసలా కనబడ్డాను. నలుగురు పిల్లల తల్లినయ్యేసరికి మీ కంటికి ముసలి డొక్కనైపోయాను" అంటూ ఏంటిదాన్ని అక్కున చేర్చుకుని తన ఏడుపుని తారాస్థాయికి హెచ్చించింది అలివేలు.

"ఆపవే నీ శోకాలు . . . . ఎవరు చచ్చారని అలా ఏడుస్తావ్ . . . . ఒక పక్క ఆఫీసుకి టైం అయి నేను తొందరపడుతుంటే ఈ గోల ఏమిటే . . . ఛీ . . . పాడుకొంప . . . . వెధవ కొంప . . . నరకం . . . . దీనికన్నా వల్లకాడే నయం" చిదరించుకుంటూ వీధి గుమ్మం దాటబోయాడు సుందరం.

"ఏమిటీ సుందరం! అంటున్నావ్ . . . మా ఇల్లు నరకమా? దీన్ని కన్నా వల్లకాడే నయమా? అయితే ఇకనేం . . .హాయిగా నిక్షేపంగా అక్కడే ఉండు—" అంటూ గండుపిల్లిలా ఎదురయింది ఆ ఇంటి యజమానురాలు.

ఈ హటాత్ దాడికి కంగారు పడ్డాడు సుందరం.

"సారీ . . .సారీ . . ." అంటూ నాలిక కొరుక్కుంటూ వారి సంభాషణ చాటుగా వినడం తప్ప ఈవిడికి వేరే పని లేదని కసిదీరా గొణుక్కుంటున్నాడు.

"పిన్నిగారూ . . . . అయిపోయిందండీ . . . అంతా అయిపోయింది. నా రోదన అరణ్య రోదనలా మిగిలింది పిన్నిగారూ" అంటూ మొదలు నరికిన చెట్టులా పిన్నిగారిపై వాలిపోయింది అలివేలు.

"ఏమిటయ్యా సుందరం . . . ఈ గోల . . . ఇల్లాలు కంట తడిపెడితే ఇంటికి జయంకాదు. అసలేం జరిగింది అంటూ పిన్నిగారు సుందరాన్ని అటకాయించి ఆరాలు తీయసాగారు.

"ఏముందండీ . . . .మామూలు గొడవే. పడ్డగింజలో బియ్యపు గింజ—న న్నీ వైట్ డ్రస్‌లో ఆఫీసుకి వెళ్ళవద్దంటున్నది." కొంచం విసుగ్గా ముఖం పెట్టి తన డ్రస్‌ని సవరించుకున్నాడు సుందరం.

"అలాంటప్పుడు ఇంకో బట్టలు వేసుకోకూడదూ . . . చిన్న పిల్లలా ఈ తగవులాటలు దేనికీ. . . . తెల్ల బట్టలు మాపుకి ఆగవని, ఉతకడం కష్టమని అలివేలు ఉద్దేశం—" అంటూ అలివేలు మనోభావాలకి తాత్పర్యం చెబుతున్నారు పిన్నిగారు.

అలా మగలకి తగవులు పెట్టడం, తీర్చడం వారి హాబీ.

"నే నిప్పుడు ఆఫీసులో పని చేయడానికి

వెళ్ళ

వ్వాను గానీ రోడ్ల మ్మీద వూడ్వడానికి వెళ్ళడం లేదు. ఎప్పుడు చూసినా నల్లప్యాంట్ ఎర్రషర్ట్, నీలిరంగు చొక్కా గ్రీన్‌ప్యాంట్ వేసుకుని ఆఫీసుకి వెళ్ళుతుం టుంది. ఆ కలర్ కాంబినేషన్ ఏం బావుంటుంది చెప్పండి . . .''

సుందరం ముఖం ఎర్ర బడింది. అతనికి బాగా కోపంగా ఉంది. కాని పిన్నిగారి నోటికి, భార్య నోటికి దడిచి పీకల్లైనంత వరకు వెడిగి వెడిగి మాట్లాడుతున్నాడు.

''ఏమిటయ్యా సుందరం! ఇంతవయస్సొచ్చినా మీ పేచీలు. అయినా ఆఫీసులో వర్క్ చేయడానికి, మాచింగ్ కలర్స్, వైట్ డ్రెస్‌లూ టకప్‌లు, నెక్‌టైలూ, కోట్లు—పోకులు ఎందుకు? ఏదో అమ్మాయి, నువ్వు కలిసి అలా షికారుకి వెళ్ళనప్పుడో సినిమాకి వెళ్ళినప్పుడో నీట్‌గా దర్జాగా మంచి బట్టలు వేసుకుంటే బాగుంటుంది గాని—''

పిన్నిగారి మాటల్నిఅందుకుంటూ—''అలా బుద్ధి చెప్పండి పిన్నిగారూ . . . పెళ్ళాం పక్కన లేని పుడు ఆ స్నో పూతలూ పౌడర్ వెల్లలూ ఎవరి కోసమో అడగండి పిన్నిగారూ . . . ఈ వైట్ డ్రెస్‌లు టప్ ఎందుకు . . . ఆఫీసులో పనిచేయ డానికి ఈ పోకిలా వేషాలు ఎందుకో అడగండి పిన్నిగారూ'' అగ్నిలో ఆజ్యం పోసినట్లంది అలివేలు.

''అవమానం. . . దారుణం... .దుర్మార్గం. . . ఘోరం . . . అన్యాయం'' మాటల కోసం తడుము కుంటున్నాడు సుందరం.

''దీంట్లో అన్యాయమేమ ఉంది సుందరం! మా పెద్ద అల్లుడికి మా అమ్మాయి మంచి మంచి చీరెలు కట్టుకుని అందంగా అలంకరించుకుని ఆఫీసుకు వెళ్ళడం ఇష్టం లేదు. మా అమ్మాయి ఎదురు తిరిగింది. తను నాకు ఉత్తరం రాశాడు.

నేను వెంటనే అక్కడికి వెళ్ళి. భార్య అందం... అలంకరణ పోకులు భర్త కోసమే కదా . . . అతను చెప్పినట్లు వినమని మా అమ్మాయికి నచ్చచెప్పి వాళ్ళ కాపురం—''

ఆవిడ ఇంకా ఏవేవో చెబుతూనే ఉన్నది.

''కర్మ... కర్మ... ''ఉడికిపోతున్నాడు సుందరం

నీతి న్యాయం ,ధర్మం, మనిషిమనిషికి మారవు సుందరం! మా అమ్మాయిని శాసించిన అధికారమే ఇప్పుడు శాసిస్తున్నది. భర్త అందచందాలు భార్య సొంతమే గదా . . .అలివేలు చెప్పినట్లు విను. . . అనవసరంగా మామామయ్యగార్ని రంగంలోకి లాగకు.

సంసార రథానికి ఆలుమగలు రెండు చక్రాల్లాంటి వాళ్ళు—'' అంటూ ఉపన్యాసం అందుకున్నారు పిన్ని గారు.

''ఈ రోజుకి నన్ను వదలిపెట్టండి. పదకొండు గంటలవుతున్నది'' అన్నాడు సుందరం కొంచెం వేడికోలుగా.

పిన్నిగారి ఉపన్యాసంతో అతనికి పిచ్చెక్కినట్లు అయింది. ఆవిడతో వాదనకు దిగడం కొరివితో తల గోక్కోవడం లాంటిదని అక్కడ నుంచి తప్పించు కోవా లని ప్రయత్నిస్తున్నాడు. ''అయిన ఆలస్యం ఎలాను అయింది. బట్టలుమార్చడానికిఎంతసేపు పడుతుంది. మీ కోసం కుట్టించాను ఈ నల్లప్యాంట్, గ్రీన్

# కాగితం పులి!

కాగితం పులులు
కరవడం చేతకాక
అరుస్తాయి
నీటి చుక్క మీద పడితే
చాలు
తడిసి దడిసి
తోకముడుస్తాయి

- ఎల్లోరా

షర్ట్—వేసుకోండి'' అంటూ అతనికి బట్టలు అందిం చింది అలివేలు.

తప్పదా అన్నట్లు భార్య వంక చూశాడు సుందరం.

''జన వాక్యం కర్తవ్యం—'' అంటూ కిసుక్కున నవ్వింది అలివేలు.

ఆమె కిప్పుడు చాలా ఆనందంగా ఉంది. అంత వరకు తన భర్త తనికి దూరమైపోతున్నాడేమోనని కించిత్ భయం ఆమెకుండేది. ఇప్పుడీ డ్రెస్‌లో తన భర్తని ఎవరూ మెచ్చుకోరు. ఆకర్షించరు. పైగా నవ్వు కుంటారు. అసహ్యించుకుంటారు. అందుకేఆమెకి చాలా ఆనందంగా ఉంది.

''మీ వారు వైట్ డ్రెస్‌లో రాజశేఖరంలా ఉంటారని ఎదురింటి వెంకటలక్ష్మి, పక్కింటి పార్వతి పొగిడేసరికి అలివేలు పొంగలేదు. ఆమెని కోపం దుంఖ, అసూయ, ఉక్రోషం, ఉన్మాదం, ఆనందం ఒకేసారి ఉప్పెనలా ఆవరించాయి. సుందరం తనచూపులతో ఎదురింటి, పక్కింటి వాళ్ళను వాళ్ళని పలకరించడం చాలా సార్లు గమనించింది అలివేలు.

ఒక రోజు ఈ విషయంపై అతన్ని నిలేసింది.

''నేను అందంగా హాండ్‌సమ్‌గాఉన్నానని అందరూ నన్ను చూస్తున్నారు'' అంటూ కాలర్ ఎగరేశాడు సుందరం.

అలివేలు బిక్క ముఖం వేసింది.

''నేనంటే నీకు లక్ష్యంలేదుగానీ నన్ను చాలామంది లైక్ చేస్తున్నారు. అంతదాకా ఎందుకు? మా ఆఫీసులో సుగంధికి నేనంటే చాలా ఇష్టం.'' అమెని రెచ్చగొట్టాడు. అలివేలు కన్నీరు మున్నీరు ఏడ్చేసింది.

''ఎందుకే అనవసరంగా ఏడుస్తావ్? నువ్వంటే నాకు చాలా ప్రేమా . . . అది . . . యిదీనూ . లైఫ్‌లో థ్రిల్ కోసం ఈ అడ్వంచర్స్. జస్ట్ ఫర్ ఫన్ సేక్. నీకూ పిల్లలకి ఎటువంటి అన్యాయం చేయను. బిలీవ్‌మీ, జస్ట్ ఫర్ ఫన్ సేక్ ఈ పార్ట్ టైం లవ్—'' అంటూ ఆమెకి నచ్చ చెప్పాడు ''స్కై థ్రిల్లింగ్ కోసం కొంత

కుంటారు. మళయాళ సినిమాలు చూస్తారో రాజకీయాలు చర్చిస్తారు. రేసెస్‌కి వెళ్తారో పేకాట ఆడతారు. కాని చాలా కొద్దిమందే స్త్రీలతో స్నేహం చేసి జీవితంలోని థ్రిల్‌నిఎంజాయ్ చేస్తారు''

—అంటూ తన ప్రేమ వ్యవహారాల వల్ల తన దాంపత్య జీవితానికి ఎటువంటి ముప్పురాదని వాగ్దానాలు చేస్తూ ఒట్లు వేస్తున్నాడు సుందరం. అలివేలు ఏడుస్తూనే అతని మాటల్ని కొట్టి పారేసింది. పిన్నిగార్ని సలహా అడిగింది. గోడలకి కూడా చెవులుంటాయని తన సలహాల్ని అలివేలు చెవిలో వూదింది పిన్నిగారు.

''కొబ్బరి నూనె కిలో ఇరవై రూపాయిలు. కుంకుళ్ళు కిలో పది రూపాయిలు. బియ్యం రెండున్నర. మీరు తినేతిండి ఆ స్పైడ్‌లాక్స్ వరి పోతుంది. మీరు గెడకర్రలా ఉన్నారు. అవేమో భయంకరంగా మర్రి వూడల్లా ఎదిగిపోతున్నాయి అయినా మీ కాజులపాల క్రాపు ఎందుకండీ . . . నమ్మర్ క్రాపు చేయించుకుంటే ఖర్చుకి ఖర్చు కలిసివస్తుంది. మీరేమో ఇంచక్కా నలుగురు పిల్లల తండ్రిలా ఉంటారు'' అంటూ సుందరం క్రాపుపై దండయాత్ర చేసింది అలివేలు. పెద చెవుల చెట్టులా విలవిల్లాడు సుందరం.

''శీతాకాలంలో పౌడర్ ఎందుకుకండీ . . . వెల్లవేసినట్లుగా ఉంది మీ ముఖం. ఆ స్నో ఎందుకు రాసుకుంటారండీ జిడ్డోడుతున్నట్లుగ ఉంది ముఖం. శుక్రవారంలేదు, ఏకాదశిలేదు.శని వారం లేదు. అమావాస్య లేదు, మంగళవారం లేదు అశ్వనీ నక్షత్రంలేదు. ఆదివారం లేదు. రాహు కాలంలేదు. యమగండం లేదు. రోజు ఆ గెడ్డాన్ని చెక్కుతారెందుకండీ . . . . గెడ్డం గీసుకుంటేనే శుభ్రంగా ఉన్నట్లా లెక్కా? ఆఫీసుకి పనికి గెడ్డం అడ్డువస్తుందా?'' అంటూ సుప్పటి దులిపి నట్లు దులిపేసింది అలివేలు. ఆ వెంగ పురుగు నోరెత్తలేదు.

''మీ కోసం ఎర్రప్యాంటు నీలం షర్టు తీసు కున్నాను. అంటూ ఆ బట్టల్ని అతనికి అంటగట్ట డానికి నగలు కురిపించింది. ఆమె వేషాలకి అతను మురిసి పోలేదు. ఆమె ఏడ్చేసింది. పిన్ని గార్ని రంగంలోకి లాగింది. సుందరం భార్యకి లొంగిపోయాడు పిన్ని గారి నోటికి దడిచి. మామగారు వస్తారేమోనని భయపడి. పిన్నీసుతో వచ్చే ముల్లుకి ఆపరేషన్ ఎందుకని బిక్కమొహంతోడిలో దసరా వేషంతో ఆఫీసుకి బయలుదేరాడు సుందరం.

* * *

సినిమా చూస్తున్న సుగంధి అసీజీగా సీటులో కదిలింది. అది మామూలు కదే. ప్రతి ఇంట్లో జరుగుతున్న సంఘటనలే. భార్య భర్తలు కీచులాడు కుంటున్నారు. భర్త చెయ్యి చేసుకున్నాడు. భార్య ఏడుస్తున్నది. ఆ దృశ్యాన్ని చూస్తున్న ఆడ వాళ్ళ నయిట చెంగులు తడిసి ముద్దయిపోతున్నాయి ఆ సినిమాని, ఆ ప్రేక్షకుల్ని చూడలేక కళ్ళు మూసుకుంది సుగంధి.

అడది ఉద్యోగం చేసినా చేయకపోయినా ఇంటిపని, వంట పని, పిల్లల [illegible]

పది సిగరెట్లు తాగుతారు. పందు పుచ్చు భర్త సేవలు తప్పకుండా చేయాలనే పాత ఆలోచనలున్న హనుమంతరావు సుగంధి భర్త. దర్జాగా ఉద్యోగస్తుడే. నేను మొగ పురుషుణ్ణి కనక ఇంటి పనులు చెప్పకని ఏవగించుకుంటాడు హనుమంతరావు. ఇంట్లో కొంచెం హెల్ప్ చేయమని అర్థించేది సుగంధి. పనేమిరా అంటూ పాత యూళం సినిమాలు చూసేవాడు. వంట మనిషిని పెడతానని బెదిరించింది సుగంధి. నీ ఇష్టం అంటూ నిర్లక్ష్యంగా రేపు పుస్తకాలను తిరిగేస్తున్న హనుమంతరావ్ని చూడగానే ఆమెకి తిక్క రేగింది.

ఆ రోజు వంటగాస్ అయిపోవడం వల్ల కిరసనాయిల్ ఎవరు తేవాలన్న విషయం మీద ఇద్దరూ కీచులాడుకున్నారు.

"నీ కంతగా కష్టంగా ఉంటే ఉద్యోగం మానేయ్' అంటూ పేపర్లో తల దూర్చాడు హనుమంతరావు.

ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్న ఆడదాని బ్రతుకే ఇలాగుంటే రేపు తాను వంటింట్లో కూర్చుంటే తన బ్రతుకు మరింత అధ్వాన్న మవుతుందని అర్జంట్‌గా వంటమనిషిని మాట్లాడింది సుగంధి


ఒకరకం కాదు రెండు రకాలు :

ఫోర్‌హాన్స్-చిగుళ్ల కోసం

మీకు తెలిసిన నారింజపండు రంగు ప్యాక్‌లో




మరొకటి...చక్కని నీలిరంగు ప్యాక్‌లో

ఫోర్‌హాన్స్

శక్తివంతమైన

ఫ్లోరైడ్‌తో...పిప్పి పళ్లు రాకుండా చేస్తుంది



ఇది రుచిగా ఉంటుంది!




ఇది నురుగునిస్తుంది!




దీనిలో ఫ్లోరైడ్ ఉంది!

ఫోర్‌హాన్స్ చిగుళ్లను రక్షిస్తుంది



చిగుళ్లు బలహీనంగా, మెత్తగా ఉంటే, మీ పళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ అవి వదులై ఊడిపోవచ్చు. ఫోర్‌హాన్స్‌తో బ్రష్ చేసుకుంటే చిగుళ్లు గట్టిగా, ఆరోగ్యంగా ఉంటాయి.

ఫ్లోరైడ్ పళ్లను రక్షిస్తుంది



పిల్లలలో, ఫ్లోరైడ్ పంటి ఎనామెల్ పొరను గట్టి పరచి పిప్పిపళ్లు కాకుండా కాపాడుతుంది. పెద్దలలో ఫోర్‌హాన్స్‌లోని ఫ్లోరైడ్ పంటి ఎనామెల్ పొర నిరోధక శక్తిని పెంచి దంత క్షయాన్ని కల్గించే క్రిములనుంచి పళ్లను కాపాడుతుంది.




చక్కని నీలిరంగు ప్యాక్‌లో

ఫ్లోరైడ్‌గల ఫోర్‌హాన్స్ చిగుళ్లనూ, పళ్లనూ రెండింటినీ రక్షిస్తుంది.

ఆ రోజు ఆఫీసుకి వెళ్ళలేక కలతబడిన మనసుతో సినిమాకి వచ్చింది.

పాదాలకి చల్లగా నీరు తగలగానే ఉలిక్కిపడి సీట్లోంచి లేచి ఒక్క పరుగుతో హాల్లోంచి బయటికి వచ్చింది సుగంధి. గేటు దగ్గరున్న శిఖండి లాంటి మనిషి "ఏమండీ!, సినిమా బాగుండలేదా? మధ్యలో వెళ్తున్నా రెందుకమ్మా' అంటూ చాలా మర్యాదగా ప్రశ్నించాడు.

"బాగానే ఉంది." అంటూ ఒక అడుగు ముందుకు వేసింది సుగంధి. ఆ శిఖండి రెండు అడుగులు ముందుకేసి ఆమెని అటకాయిస్తూ— "ఆడవాళ్ళకి బాగా నచ్చాలని పిక్చర్‌లో ప్రతి షాట్‌ని మా కళ్ళల్లో నీళ్ళు తిరిగితే గాని ఓ.కే. చేయలేదు. నేనే ఈ పిక్చర్ నిర్మాతని. డైరెక్టర్నీ, రచయితని, హీరోని —" అంటూ పళ్ళు యికిలించాడు.

"అందుకనే చాలా బాగుంది." అంటూ కృత్రిమ నవ్వు నవ్వింది.

"మరి వెళ్ళి పోతున్నారేం?" శిఖండి సందేహం.

"నాకు ఈతరాదు." సన్న సన్నగా హాయిగా నవ్వేసింది సుగంధి. ఆ నవ్వుకి తన నవ్వుని జత పరిచాడు సుందరం.

అలివేలు, పిల్లి గార్ల అల్లరితో చికాకుపడి ఆఫీసు ఎగ్గొట్టి అతను మాటినీకి వచ్చాడు. సినిమా దుఃఖం భరించలేక హాల్లోంచి బయటికి వచ్చాడు. సుగంధిని చూడగానే అతనికి ప్రాణం లేచి వచ్చింది. ఇద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. సుగంధి జోకులంటే అతని కిష్టం. అలివేలుకి జీవితమంటే పిల్లల చదువులు, వాళ్ళ పెళ్ళిళ్ళు ఆ పిల్లల ఆటపాటలే ఆమెకి ఆనందం భర్తతో లైఫ్ ఆమెకి సీరియస్. అందుకే దాంపత్యపు డెడ్ రొటీన్ వర్క్‌తో బోర్ కొట్టిన సుందరం, సుగంధి స్నేహంతో పరవశించి పోతాడు.

"హలో మీరా?" పులకరించిన మేనుతో పలకరించింది సుగంధి అతని దుస్తుల్ని చూస్తూ. "అవును నేనే" అంటూ తన బట్టల్ని చూసుకోలేక దుఃఖించ సాగాడు సుందరం.


"మీ అందాన్ని దిష్టి తీసినట్లున్నాయి మీ బట్టలు" అంటూ మర్మగర్భంగా నవ్వింది.

"సినిమా చూడకుండా పోతున్నారేం—" మాటల్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నాడు సుందరం.

"ఏం చూడమంటారు... బోర్... బోర్.."

"లైఫ్ కూడా అంతే. అయినా దీన్ని మనం వదలటం లేదు. సినిమా కథలన్నీ ఒకే మూసలో ఉన్నా మనం చూస్తూనే ఉన్నాం."

"ఏమిటీ మీరీ వేళ చాలా సీరియస్‌గా మాట్లాడుతున్నారు డ్రస్ మహిమా? లేక—" అంటూ మునిపంటితో క్రింది పెదవిని నొక్కుతూ గమ్మత్తుగా చూసింది మళ్ళీ తన బట్టల ప్రస్తావన వచ్చేసరికి అతనికి ఒళ్ళంతా తేళ్ళూ జర్రులు పాకినట్లయింది.




"ఈ సినిమాల గురించి మీకో కథ చెప్పనా?" అంటూ ఆమె మనసుని మళ్ళించాలని ప్రయత్నిస్తున్నాడు సుందరం.

"కథ... మీరు చాలా చమత్కారంగా చెప్తారు." పకపకా నవ్వింది సుగంధి.

ఆ నవ్వు పరిమళంతో సుందరం మేను పులకరించింది. వాళ్ళిద్దరూ తమ వాస్తవ ఉనికిని మరచి కళ్ళల్లో తేలిపోతూ కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు.

* * * *

సుందరం భార్య మాటని జవదాటక పోవడానికి కారణం అలివేలుకి పుట్టింటి వారిచ్చే పొలాల అయివేజు. అలివేలుకి కోపం వస్తే తన చేతుల్లో డబ్బు ఆడదని ఆమె కూర్చోమంటే కూర్చుంటున్నాడు నిల్చోమంటే నిల్చుంటున్నాడు.

వంటమనిషి వెంకటమ్మ పనిలో చేరగానే సుగంధి కిప్పుడు బాగా రిలీఫ్‌గా ఉంది.

సుందరం, సుగంధి ల స్నేహం జమ్మని సాగుతూంది. స్త్రీ పురుషుల స్నేహం ఎప్పుడూ ఆనందంగానే ఉంటుంది? వీళ్ళిద్దరూ భావుకులు ఎవరి హద్దుల్లో వాళ్ళుంటున్నారు. అయినా అదర్ సెక్స్‌తో స్నేహం ప్రేమగా మారడం అనివార్యం. ఏది ఏమైనా ఆడ, మగ స్నేహాన్ని చూస్తూ ఈ సంఘం ఊరుకుంటుందా?

* * *

కాలింగ్ బెల్ మోతకి విసుగ్గా తలుపులు తెరిచింది సుగంధి. నుదుటిపై విబూది రేఖలు ఎర్రని కుంకుమ బొట్టు, కళ్ళజోడు మధ్య పెట్టలేని కాంతివంతమైన కళ్ళు, ఖద్దరు పంచె, సిల్క్ లాల్చీ, జరీ కండువాతో పసుపు పచ్చని పసిడి వన్నెలో మిలమిలా మెరిసిపోతున్న ఆగంతుకుడ్ని చూస్తూ "హనుమాన్లు గారు లేరండీ." అంటూ ఆయన ముఖం మీదే తలుపులు వేయ సాగింది సుగంధి.

ఆమెకి ఆరోజు చాలా చికాకుగా ఉంది. వెంకటమ్మ తన భర్తతో ప్రేమాయణం సాగిస్తున్నదని ఇరుగుపొరుగుల వాళ్ళు చెప్పగా వింది. మలయాళం సినిమాలు, ఆత్మభాష తప్ప అన్ని విషయాలపై ఆసక్తి కనబరచని తన భర్తని ఆ వంట లక్క వల్లో వేసుకుంది. నిజానిజాలు పరీక్షించాలని ఒక రోజు ఆఫీసునుంచి ముందుగానే ఇంటికి వచ్చింది. పిల్లలిద్దరూ బిస్కట్లు తింటూ వరండాలో ఆడుకుంటున్నారు. పిల్లిలా వంటింట్లోకి వెళ్ళింది. హనుమాన్లు సొరకాయ తరుగుతూ ఏవో జోక్స్ పేలుస్తున్నాడు. వెంకటమ్మ నవ్వుతూంది. చురచురమనే తన చూపులతో వాళ్ళకి వాతలు పెట్టి ఆరోజు రాత్రి భర్తని నిలేసింది.

"ఏమిటే అంత కొంపలు మునిగిపోయేట్లు చూస్తావ్. మీ ఆఫీసులో నీ కొలీగ్స్‌తో నువ్వు మాట్లాడటం లేదా? నవ్వడం లేదా? సరదాగా ఉంటున్నావా? నే నెప్పుడైనా తప్పుపట్టానా? నీ స్నేహితులతో నువ్వు సినిమాకి వెళ్తే వాళ్ళతో కాపురం చేస్తున్నావని అభాండాలు వేశానా?" అంటూ మెత్త మెత్తగా చీవాట్లు పెడుతూ—

"నేను మొగాడ్ని — నా ఇష్టం వచ్చినట్లు తిరుగుతాను" అంటూ ఎదురు తిరిగాడు హనుమాన్లు.

* * * *

"నా పేరు యాజ్ఞవల్క్యశర్మ. మాది చాదస్తం అగ్రహారం" కంగుమని ఆయన గొంతు వినబడగానే గత స్మృతుల నుంచి తేరుకుని ఉలిక్కిపడింది సుగంధి. ఆయన గదిలోకి వచ్చారు. ఆమె అవాలోచితంగా హాండ్ బాగ్ లోంచి రెండు రూపాయలు తీసి ఆయనకిస్తూ వెళ్ళి రండి అన్నట్లు చూసింది.

"క్షమించాలమ్మా. నేను యాచకుడ్ని కాదు. జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలుగు పండితుడిగా పని చేస్తున్నాను. సక్రమంగా జీతాలు రాకపోయినా ఒకర్ని దేహి అని యాచించే స్థితికి నే నింకా దిగజారలేదమ్మా. ఋణం చేసైనా, నెయ్యి త్రాగాలనే వంశంలో పుట్టాను. అందుకే మా అగ్రహారాలు పోయాయి. మీకు యాచకులా కనబడుతున్నాం" అన్నారాయన ఆవేదనగా.

తన ఆ సంకల్పిత చర్యకి నొచ్చుకుని "క్షమించండి శర్మ గారూ...నా మనస్సు చాలా చికాకుగా ఉంది. మీ

తెలియక తొందర పడ్డాను. వీరు మా వారి బంధువులా? స్నేహితులా? వారిప్పుడు ఇంట్లో లేరు. ఆఫీసుకి వెళ్ళారు'' అంది సుగంధి.

"మీ వారు ఇంట్లో లేరని నాకు తెలుసమ్మా. వంట మనిషిని పంపించి మీవారింట్లో చెయ్యి కాల్చుకుని ఆఫీసుకి సెలవు పెట్టారని తెలుసు. అడగక పోయినా హితవు చెప్పాలన్నారు" అంటూ సాలోచనగా ఆగారు శర్మగారు.

"కూర్చోండి." అంది ముభావంగా సుగంధి. ఆయన చెప్పే హితవు ఏమిటాని ఆమె కనుబొమలు ముడివడినాయి.

ఆయన కూర్చుంటూ—"నువ్వూ కూర్చోవమ్మా. అలా పిలిచినందుకు ఏమీ అనుకోకమ్మా..నాకు కూతురు లాంటి దానివి" అంటూ ఆమె కూర్చో గానే తిరిగి అందుకున్నారు.

"హనుమాన్లుగారు ఇంత నీచ స్థితికి దిగజారుతారని నేనెప్పుడూ అనుకోలేదమ్మా."

బాంబు ప్రేలినట్లయింది సుగంధికి. ఇలా ఎప్పుడో ఒకప్పుడు వినవలసి వస్తుందని ఆమె ఊహించింది. ఆమె ముఖంపై రంగులుమారాయి. ఆయనకి అభిముఖంగా కూర్చో లేక లేచి కిటికీ దగ్గరికి వెళ్ళి బయటికి చూడసాగింది.

"బాధపడకమ్మా. 'ఈ మొగవాళ్ళ బుద్ధులే అంత. వెంకటమ్మా హనుమాన్లు గారు వెంటబెట్టుకుని "ఈనాటి యువకులు" సినిమా హాల్‌కి వెళ్తుంటే నా కళ్ళని నేనే నమ్మలేక పోయాను. ఆమెని వీలైనంత ఉద్రేక పరచడానికి ప్రయత్నిస్తున్నారు శర్మగారు. వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటున్నది సుగంధి.

"ఈ మొగవాళ్ళ నైజమే ఇంత తల్లీ. ఆడది ఒంటరిగా కనబడితే వెకిలి వేషాలు వేస్తారు. అందులో అందుబాటులో ఉంటే ఆమెని సర్వనాశనం చేసే —" ఆయన మాటలు పూర్తి కాకుండానే సుగంధి విసురుగా వెనక్కి తిరిగి చురుగ్గా అంది. అలా ఎందుకు ప్రవర్తిస్తారండీ."

"తేలుకి ఎవరు అపకారం చేశారని అలా ప్రవర్తిస్తుంది." మర్మగర్భంగా ఆమె వైపు చూశారు శర్మగారు. ఆమె నేత్రాలు శ్రావణ మేఘాలయినాయి.

"నెమలి కంట నీరు పెడితే వేటగానికి జాలా? ఇప్పటికీ మించిపోయింది లేదు. నువ్వు మేలుకుంటే నీ కుటుంబం ఒడ్డున పడుతుంది. అంతా నీపై ఆధారపడి ఉంది.

"నన్నేం చేయమంటారు."

"ముందు నిన్ను నీవు రక్షించుకోవాలి. ఆ తరవాత హనుమాన్లు గారు గురించి ఆలోచించవచ్చును. సుందరంతో నీ స్నేహం అంత వాంఛనీయంకాదమ్మా."

"సుందరమా? ఇప్పుడు ఆయన ప్రసావన ఎందుకు" అంటూ ఆశ్చర్యపోయింది సుగంధి.

శర్మగారు చిన్న చిన్నగా నవ్వుతూ అన్నారు. "సుందరం కూడా మొగవాడే. అవకాశం దొరగానే అతని చేతుల గాలి పుకారై వెళ్ళిపోతాడు. నష్టపోయేది నువ్వేనమ్మా. ఈ సంఘం దృష్టిలో చెడ్డదానివి నీవే అవుతావు"

సత్తా!
ఎండలో బండలు కొట్టే వాడికి
సమాజం నాడి తెలుసు
సమయం కలిసొస్తే
బండబారిన సమాజాన్ని
బద్దలు కొట్టడం అతనికే తెలుసు
- ఎల్లోరా

ఆమె కళ్ళని పెద్దవి చేసింది. ఆమె పెదవులు వణుకుతున్నాయి.

"మీ మాటల్లో చెప్పాలంటే వాటీజ్ రాంగ్ ఇన్ ఇట్ అంతేనా." కాదనట్లు తల అడ్డంగా ఊపింది సుగంధి.

"డెడ్‌లీ టెన్స్ లైఫ్‌తో బోర్ కొట్టి జస్ట్ ఫర్ రిలాక్సేషన్ కోసం అదర్ సెక్స్‌తో ఫ్రెండ్‌షిప్ చేస్తారు. లైఫ్‌లో ఏదో తెలిని థ్రిల్ ఎంజాయ్ చేస్తున్నట్లు ఫీలవుతారు. నథింగ్ బట్ ఫర్ ఫన్ సేక్ అంటూ హోటల్ రూమ్‌లో కలుస్తారు. వాట్ ఈజ్ రాంగ్ ఇన్ ఇట్ అంటూ వాళ్ళాంటి వాళ్ళని ప్రశ్నిస్తారు."

"శర్మగారూ... శర్మగారూ." అంటూ అస్పష్టంగా గొణికింది సుగంధి.

"నూటికి తొంభై శాతం స్త్రీ పురుషుల స్నేహం పరిధి వాంఛలాంటిది. దీన్ని ఎవరూ ఆపలేరు. ఆపినాపి కట్టలై మనస్సుల్ని మురిపిస్తాయి. కవ్విస్తాయి. అతను కాటు వేస్తాడు. నీకు మచ్చ మిగిలిపోతుంది. తిరుగుబోతనే బిరుదు నీకు, రసికుడనే గౌరవం అతనికి వస్తుంది. నా మాట వినమ్మా. అతనితో తిరగడం తగ్గించమ్మా."

శర్మగారి హితబోధ వింటూ ఆలోచిస్తున్న సుగంధి అనాలోచితంగా అంది—"సుందరంకూడా అలాంటి వాడేనా శర్మగారూ."

ఆమె ఇప్పుడు సుందరం విషయంలోనే శంకిస్తున్నది.

"పాముకాళ్ళు పాముకెరుక"— అంటూ ఒక నవ్వు నవ్వేశారు శర్మగారు.

అనుమానంగా ఆయన వంక చూస్తూ నిలువెల్లా వణికిపోయింది సుగంధి. ఆమె ముఖంలో రంగులు మారాయి...

"కంగారు పడకమ్మా. మాట వరసకి అన్నాను. నేను మొగబుద్ధి గురించే చెప్పాను. నా బాధంతా నీ గురించే తల్లీ. పురుషుడు విశృంఖలంగా తిరుగుతున్నప్పుడు స్త్రీలు మాత్రం సంకెళ్ళు ఎందుకు వేసుకోవాలనే వాదన అంత ఆరోగ్యకరమైనది కాదమ్మా. ఇద్దరూ కలిసి తప్పు చేసినా శిక్ష స్త్రీకే విధిస్తుంది ఈ ప్రకృతి, ఈ సంఘం. అంతెందుకు ఆడదే అన్ని విధాలా నష్టపోతున్నది. ఈ తాత్కాలిక ఆకర్షణలో లైకింగ్‌లా, మీరు నవ్వులాటకి అనుకునే ఈ హార్ట్ డ్రాప్స్ లవ్‌లు అంత ఆరోగ్యకరమైనవి కావమ్మా. మన సంఘ వాతావరణానికి సరిపోవమ్మా'' అంటూ శర్మగారు రెండు క్షణాలు ఆగారు.

సిగ్గుతో తలవంచి నేలమీద కాలి బొటన వ్రేలితో రాస్తూ ఆలోచిస్తున్నది సుగంధి. తనూ, సుందరం ఒకటి రెండు సార్లు ఉద్రేక పడిన మాట వాస్తవం. తనూ సుందరాన్ని వాంఛిస్తున్నదా? లేదా సుందరమే తనని రెచ్చగొడుతున్నాడా? ఎందుకిలా జరుగుతున్నది? శర్మగారు చెప్పినట్లు ప్రచ్ఛన్న శారీరక వాంఛలతో ప్రతి రూపాలేనా ఈ ప్రేమలు, ఆకర్షణలు, లైకింగ్‌లు, ఇష్టపడటాలు...

"మీరిద్దరూ వయసు మీరినవారే. ఏది మంచో, ఏది చెడో తెలిసినవారే! కాని ఈ కలుషిత సంధియుగపు వాతావరణం మనిషిని ఎక్కడికి తీసుక వెళుతున్నదనేదే నా ప్రశ్న. ఈ ప్రశ్నకి సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే నీతి నియమాలు, నైతిక విలువలు మనిషికీ మారుతున్నాయి. నేనేమైనా ఎక్కువగా మాట్లాడుతున్నానా? నిన్నేమైనా కష్టపెట్టేటట్లు మాట్లాడితే క్షమించమ్మా.'' అన్నారు కొంచెం ఆవేదనగా శర్మగారు.

"పెద్దవారు... నా హితవు కోరి చెబుతున్నారు. మీకే నేను కృతజ్ఞతలు చెప్పుకోవాలి. నా ప్రవర్తన మారడం వల్ల మా వారిలో మార్పు వస్తుందా? ఈ పురుషుల నైజం మారుతుందా? ఈ సంఘం మారుతుందా?'' కొంచెం ఆవేశంగా అడిగింది సుగంధి.

"హనుమాన్లు సంగతి నాకు వదిలేయ్. అతను నా శిష్యుడు. రేపే నాటికి అతని చేత గడ్డి తినిపిస్తాను. నీకు క్షమాపణ చెప్పిస్తాను. నా ఒక్కడి వల్ల ఈ సమాజం మారుతుందనే సందేహం ఉన్నంతకాలం ఈ సంఘం మారదు. ఇలానే ఉంటుంది. అప్పట్లో చెప్పడం మరిచాను. మా అల్లుడే సుందరం. అసలే నా ఏకైక సంతానం. కొడుకైనా కూతురైనా అదే. దానికి కొంచెం చాదస్తం, మడి, ఆచారాలు, జాలీగా ఎక్కువ. అనుమానం కూడా జాస్తే. అందుకే సుందరం మా అమ్మాయికి దూరమై పోతున్నాడు. మా అమ్మాయి ఉత్తరం రాస్తే వచ్చాను. విషయాలన్నీ తెలుసుకున్నాను. నిన్ను చూశాకా అంత భయపడవలసిన అవసరం లేదనుకున్నాను."

"మా అమ్మాయి సంతృప్తి కోసం స్త్రీ పురుషుల స్నేహం వల్ల వచ్చే అనర్థాన్ని గోరంతలు కొండంతలు చేశాను. మీ ఇద్దరి స్నేహాన్ని నేను శంకించడం లేదు. ఈ సోషల్ సిస్టమ్‌లో స్త్రీ పురుషుల స్నేహం అనివార్యం కాని ఆ స్నేహం హద్దులు దాటితే ప్రమాదమని హెచ్చరిక చేయడానికే నేను వచ్చానమ్మా —'' అన్నారు శర్మగారు. ○